క్లుప్తంగా

బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి



బీబీపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థి గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు అల్లం ప్రవీణ్ అన్నారు. బీబీపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జిలతో శనివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కుంట లక్ష్మణ్, నరేందర్ రెడ్డి, రంజిత్ గౌడ్, సంతోష్ గౌడ్, నక్క రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



తాడ్వాయి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, షౌకత్‌అలీ, లక్ష్మణచారి, రాజు, అఖిల్‌రావు, రాజీవ్ కుమార్, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



కామారెడ్డి అర్బన్: జిల్లా గ్రంథాలయ సంస్థకు దాతలు అందించిన వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ శనివారం ప్రారంభిచారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో షబ్బీర్‌అలీ మాట్లాడుతూ.. గ్రంథాలయ పాఠకుల కోసం తన పుట్టిన రోజున వాటర్ ప్లాంట్ ప్రారంభింప జేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఎన్నారై దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, దాతల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కొనసాగుతున్న అంతర్గత మార్కుల పరిశీలన



కామారెడ్డి టౌన్/ మాచారెడ్డి: పదోతరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల మూల్యాంకన పరిశీలన జిల్లాలో కొనసాగుతోందని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ జిల్లా అధికారి బలరాం శనివారం తెలిపారు. కామారెడ్డి, దోమకొండ, భిక్కనూరు మండలాల్లో పలు పాఠశాలలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 48 బృందాలను ఏర్పాటు చేసి పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 20 లోపు ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. పరిశీలించిన మార్కులను ఆన్ లైన్‌లో నమోదు చేస్తామన్నారు.

పదో తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో ప్రతిభ కనబర్చి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని మాచారెడ్డి విద్యాధికారి దేవేందర్రావు సూచించారు. మండలంలోని చుక్కాపూర్ ఉన్నత పాఠశాలను ఇంటర్నల్ మార్కుల పరిశీలకులు సందర్శించారు. టీం లీడర్ లక్కిరెడ్డి రాజేశ్వర్రెడ్డి, ఉపాధ్యాయులు లింగారెడ్డి, నరేందర్, పారినాయుడు ఉన్నారు.

ఘనంగా కళాశాల వార్షికోత్సవం



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, కళాశాల చైర్మన్ గురువేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ హన్మంత్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం దిష్టిబొమ్మను టీజీవీపీ నాయకులు శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ఓ కార్పొరేట్ స్కూల్‌లో పని చేస్తున్న మహిళా టీచర్లపై ఆ పాఠశాల ఏజీఎం అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. డీఈవో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమీర్‌ఖాన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మార్గంలో నడవాలి

- సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో వక్తలు
- ఘన నివాళులు అర్పించిన గిరిజనులు

సాక్షి నెట్‌వర్క్ : సంత్ సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లాలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సేవాలాల్, జగదాంబదేవి మాత ఆలయాల్లో గిరిజనులు ప్రత్యేక పూజలు చేశారు. భోగ్ బండార్ చేసి నైవేద్యం సమర్పించారు. పలు చోట్ల ర్యాలీలు నిర్వహించారు.



కామారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న అధికారులు



భిక్కనూరు: సౌత్‌క్యాంపస్‌లో..



సోమేశ్వర్‌లో..



జుక్కల్‌లో గిరిజనులతో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



గోపాల్‌పేటలో ర్యాలీ నిర్వహిస్తున్న తండావాసులు



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



మద్నూర్‌లో..



బిచ్కుందలో..



ఎల్లారెడ్డిలో..



బాన్సువాడలో నివాళులు అర్పిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి



పిట్లంలో..



బాన్సువాడ: రాంపూర్‌తండాలో నిర్వహించిన భోగ్ బండార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



తుంకిపల్లి తండాలో..

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



పిట్లంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



జుక్కల్‌లో

ఎస్సీ వర్గీకరణ అమలుకు ప్రభుత్వం సుముఖత తెలుపడంతో మాదిగ ఉపకులాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం జుక్కల్, నిజాంసాగర్, పిట్లం, బిచ్కుంద, పెద్దకొడప్‌గల్ మండలాల్లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. – సాక్షి నెట్‌వర్క్



బిచ్కుందలో..



పెద్దకొడప్‌గల్‌లో..

18న ఉద్యోగమేళా

కామారెడ్డి అర్బన్: జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 18న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్‌లో శాశ్వత ప్రాతిపదికన నియామకాల కోసం ఉద్యోగ మేళా ఉంటుందని అన్నారు. అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణులై 30 యేళ్ల లోపు ఉన్న వారు అర్హులన్నారు. వివరాలకు 81067 64653లో సంప్రదించాలన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

లింగంపేట: మండలంలోని అయిలాపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు విద్యా సామగ్రిని శనివారం గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ నర్సయ్య వితరణ చేశారు. తన కుమార్తె మిహిర్‌వాణి జ్ఞాపకార్థంగా రూ. 11 వేల విలువైన పుస్తకాలు, పెన్నులు, పలకలు, పెన్సిళ్లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దామోదర్, ఉపాధ్యాయులు నర్సింలు, నరేశ్, పద్మ, శివానంద్, లావణ్య పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో చెత్త తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న కార్మికుడు

కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వారం రోజులుగా పేరుకుపోయిన చెత్తపై 'సాక్షి' దినపత్రికలో శనివారం ప్రచురితమైన వార్తకు మున్సిపల్ అధికారులు స్పందించారు. శానిటరీ ఎస్సై పర్వేజ్ ఆస్పత్రిని పరిశీలించారు. కార్మికులతో చెత్తను తొలగింపు పనులు చేపట్టారు. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు.

సంక్షిప్తం

జూనియర్ లెక్చరర్‌గా మాలోత్ రామచందర్



మాలోత్ రామచందర్

లింగంపేట: మండలంలోని నల్లమడుగు చిన్న తండాకు చెందిన మాలోత్ రామచందర్ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికై నట్లు తండా వాసులు తెలిపారు. రామచందర్ జేఎల్ పరీక్షను 2023 సెప్టెంబర్‌లో రాశారు. 2024 జూలైలో ప్రభుత్వం ఫలితాలు వెల్లడించగా 2025 ఫిబ్రవరి14న కౌన్సిలింగ్ నిర్వహించి జుక్కల్ జూనియర్ కళాశాలలో పోస్టింగ్ ఇచ్చారు. 2012లో డీఎస్సీ రాసి ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించాడు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే జేఎల్ పరీక్ష రాసి మల్టీజోన్-1 నుంచి జేఎల్ ఇంగ్లిష్‌లో 6వ ర్యాంకు సాధించారు. దీంతో తండా వాసులు అతనికి అభినందనలు తెలిపారు.

హైస్కూల్ రికార్డ్ అసిస్టెంట్ మృతి

నాగిరెడ్డిపేట: మండల కేంద్రంలోని గోపాల్‌పేట హైస్కూల్‌లో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న తాండూర్ గ్రామానికి చెందిన సాహెబ్ హుస్సేన్(52) శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. హెచ్‌ఎం వెంకట్రాంరెడ్డి, ఉపాధ్యాయులు సాహెబ్‌హుస్సేన్ మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు.

వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేశ్

లింగంపేట: మండలంలోని 41 జీపీల్లో మార్చి నెలాఖరు వరకు వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో పేరుకుపోయిన బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి కొరత రాకుండా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీవో మలహరి, జీపీల కార్యదర్శులు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో పశు వైద్యశిబిరం



రైతులకు క్యాన్లు అందజేస్తున్న అధికారులు

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని లింగాపూర్‌లో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహిచారు. పశువుల్లో గర్భకోశ వ్యాధులు, కృత్రిమ గర్భధారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఉత్తమ పాడి రైతులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు రవికిరణ్, అనిల్‌రెడ్డి, డీఎల్‌డీఏ కృష్ణ, పాలకేంద్రం అధ్యక్షుడు మంచాల రాజు, కార్యదర్శి సంజీవరెడ్డి, గోపాలమిత్రలు శ్రీనివాస్, బాలయ్య, మహిపాల్‌రెడ్డి, బ్రహ్మం, బాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు

లోకల్ వాహనాలను మినహాయించాలి



మాట్లాడుతున్న సీఐ సంపత్‌కుమార్

భిక్కనూరు: మండల సమీపంలో ఉన్న టోల్‌ప్లాజా మీదుగా వెళ్లే మండల కేంద్ర వాహనదారులకు పన్ను మినహాయింపు ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ విషయమై మండల కేంద్రంలో టోల్‌ప్లాజా ఇన్‌చార్జి ప్రకాశ్, గ్రామస్తులతో భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్, ఎస్సై ఆంజనేయులు శనివారం సమావేశం నిర్వహించారు. టోల్‌ప్లాజా ప్రారంభమైన నాటి నుంచి లోకల్‌వాహనాలకు పన్ను తీసుకోలేదని గ్రామస్తులు తెలిపారు. నూతన కాంట్రాక్టర్ వచ్చినప్పటి నుంచి పన్ను వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సీఐ లోకల్ వాహనాలకు గతంలో మాదిరిగానే మినహాయింపు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో బోగరి సంతోష్‌కుమార్, అక్తర్‌పాషా, నాగరాజు, సత్యనారాయణ, బాబు, గంగళ్ల రవీందర్, రాజబాబుగౌడ్, బల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట



రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు

బాన్సువాడ రూరల్: వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసేక్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్‌శాఖ బాన్సువాడ డీఈఈ ప్రభాకర్‌రావు రైతులకు సూచించారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలంబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొగులాన్‌పల్లి, తిర్మలాపూర్ గ్రామాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా వంగిపోయిన స్తంభాలను సరిచేస్తామన్నారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం తిర్మలాపూర్ శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. ట్రాన్స్‌కో రూరల్ ఏఈ అనిల్‌కుమార్, ఎస్‌ఎల్‌ఐ వెంకట్రాములు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

శివాలయంలో పూజలు



కామారెడ్డి రూరల్: దేవునిపల్లి ఉన్న శివాలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో సాయాగౌడ్, పందిరి చంద్రశేఖర్, నిట్టు నారాయణరావు, లద్దూరి లక్ష్మీపతియాదవ్, తన్నీరు శేఖర్, చిన్నోళ్ల గోపాల్‌రావు, కుసుమ రాజారాం తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో..



తాడ్వాయి: తాడ్వాయిలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

అన్నదానం

భిక్కనూరు: మండల కేంద్రంలోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఆర్పీల కుటుంబాలను ఆదుకోవాలి



ఎల్లారెడ్డిలో నివాళులు అర్పిస్తున్న సీఆర్పీలు



నిజాంసాగర్‌లో..

సాక్షి నెట్‌వర్క్: ఎల్లారెడ్డి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్పీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీఆర్పీలు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా చేగుంట మండలంలో పని చేసే సీఆర్పీలు రమేశ్, శ్రీనివాస్ కాంపెక్స్ సమావేశానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కామారెడ్డి పట్టణంతో పాటు ఎల్లారెడ్డి, నిజాంసాగర్, లింగంపేట, భిక్కనూర్, మాచారెడ్డి మండలాల్లో సీఆర్పీలు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

పలుచోట్ల నిరసన తెలిపారు. బాధిత కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లింగంపేటలో..



భిక్కనూరులో..

ఘనంగా షబ్బీర్‌అలీ జన్మదిన వేడుకలు



జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డిటౌన్/ భిక్కనూరు: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వేడుకలకు షబ్బీర్‌అలీ హాజరై కేక్ కట్ చేశారు. మెగా రక్తదాన శిబిరం నిర్వహించగా 436 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు షబ్బీర్ అలీ హెల్మెట్లు, సర్టిఫికెట్లు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, అమెరికా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ టెక్సాస్ ప్రెసిడెంట్ ఫణీందర్‌రెడ్డి హైదరాబాద్‌లో షబ్బీర్ అలీని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. షబ్బీర్‌అలీ పేరిట భిక్కనూరులోని సిద్దరామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేయించినట్లు వారు తెలిపారు.



షబ్బీర్‌అలీని సన్మానిస్తున్న ఇంద్రకరణ్‌రెడ్డి, ఫణీందర్‌రెడ్డి



షబ్బీర్‌అలీకి జ్ఞాపికను అందజేస్తున్న గంప కృష్ణ